క్లుప్తంగా

శాంతి చర్చలకు కేంద్రం ముందుకురావాలి



నయీంనగర్: ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి తక్షణమే మావోయిస్టులతో కేంద్రం శాంతిచర్చలు జరపాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కే.గోవర్ధన్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25న వరంగల్ అభినవ్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్య భారతం ఏజెన్సీ ప్రాంతాల్లో నిక్షిప్తమైన అత్యంత విలువైన ఖనిజ సంపదను అదానీ, అంబానీ సంస్థలకు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేస్తోందని ఆరోపించారు. అనంతరం రాష్ట్ర సదస్సు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ నాయకులు ఎం.శ్రీనివాస్, సూర్యం, ఏ.రాజేందర్, గంగుల దయాకర్, బాలరాజు, బండి కోటేశ్వర్, ఖాన్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగుట్ట ఆలయంలో అక్రమాలు

నయీంనగర్: మెట్టుగుట్ట ఆలయంలో జరిగిన అక్రమాలపై సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మండల భూపాల్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో భూపాల్ మాట్లాడుతూ మెట్టుగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయ అర్చకుడు అభిలాష్ శర్మ.. దేవాలయ డబ్బులు, వెండి వస్తువులు, ఆభరణాల అవకతవకలకు పాల్పడిన విషయం ఆలయ ఈఓకు తెలుసని, దేవాదాయ శాఖ అధికారులకు రాసిచ్చిన పత్రంలో పేర్కొన్నారని అన్నారు. అయినా అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే అర్చకుడు, ఈఓలపై దేవాదాయ శాఖ అధికారులు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చీకటి రాజు, నాగరాజు, అశోక్, రణధీర్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



కాజీపేట అర్బన్: కాజీపేట మండలం కడిపికొండ గ్రామం ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. 1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను పాఠశాల హెచ్‌ఎం కొండ్ర మంజుల, ఉపాధ్యాయులు జమీలా బేగం, చుంచుకాల లింగారావు అందజేశారు.

తప్పిపోయిన చిన్నారి అప్పగింత

వరంగల్ చౌరస్తా: ఇంట్లో ఆడుకుంటూ తప్పిపోయిన ఓ చిన్నారి ఎట్టకేలకు స్థానికుల సమాచారంతో తల్లిదండ్రుల చెంతకు చేరింది. వరంగల్ కాశిబుగ్గకు చెందిన 8 ఏళ్ల పాప ఆడుకుంటూ రోడ్డుపైకి వచ్చి ఎటు పోవాలో తెలియలేదు. కాశిబుగ్గ సెంటర్‌లో ఏడుస్తూ కూర్చుకోవడంతో స్థానికులు గుర్తించి ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి అప్పగించారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



మడికొండ: గ్రేటర్ వరంగల్ పరిధి 46వ డివిజన్ మడికొండలోని ఎస్సీ కాలనీలో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు వస్కుల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో వైద్యులు పాల్గొని కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు.

లార్డ్స్ వృద్ధాశ్రమంలో అన్నదానం

హసన్‌పర్తి: పలివేల్పుల క్రాస్‌లోని లార్డ్స్ వృద్ధాశ్రమంలో శనివారం అన్నదానం చేశారు. ఎర్రగట్టు దేవస్థాన మాజీ ధర్మకర్త జక్కుల రాధాకిషన్ వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జక్కుల విజయ్, తోట రమేష్, ఇంద్రాక్షి, మధుమోహన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలక మండలి సభ్యుడికి సన్మానం

కాజీపేట: భద్రకాళి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన పాలడుగుల ఆంజనేయులును కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం సన్మానించారు. కాజీపేట పట్టణానికి చెందిన ఆంజనేయులును పాలకమండలి సభ్యుడిగా ప్రభుత్వం నియమించింది.

గురుకులాల్లో అదనపు సెక్షన్లు కల్పించాలి

విద్యారణ్యపురి: మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల కళాశాలల్లో అదనపు సెక్షన్లు కల్పించాలని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, స్వేరోస్ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ కోరారు. ఈమేరకు హనుమకొండలో ఆర్‌సీఓకు శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాధ్యులు ఆరోగ్యం, ప్రశాంత్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం



కేఎంసీలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు



హనుమకొండ జేఎన్‌ఎస్‌లో యోగాసనాలు వేస్తున్న క్రీడాకారులు



నిట్‌లో యోగా దినోత్సవంలో విద్యార్థులు, అధ్యాపకులు



హరిత కాకతీయలో ఆసనాలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బీఆర్‌ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి, యోగా సాధకులు



కేయూ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన యోగా దినోత్సవంలో మాట్లాడుతున్న కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం



హసన్‌పర్తిలో యోగా చేస్తున్న వాకర్స్, తదితరులు



వడ్డెపల్లి ట్యాంక్‌బండ్‌పై యోగా చేస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



నయీంనగర్: ఏకశిల హైస్కూల్‌లో యోగా దినోత్సవంలో విద్యార్థులు



జులైవాడ ప్రభుత్వ హైస్కూల్‌లో యోగా చేస్తున్న విద్యార్థులు



కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో యోగా డేలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు



తాళ్లపద్మావతి ఫార్మసీ కళాశాలలో పరకాల ఏసీపీ సతీష్‌బాబును సన్మానిస్తున్న ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు



ప్రశాంత్‌నగర్ తేజస్వీ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



కేయూ లైబ్రరీలో యోగా పుస్తకాల ప్రదర్శనలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బిక్షాలు



ఖిలా వరంగల్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో యోగా చేస్తున్న విద్యార్థులు



యోగాసనాలు వేస్తున్న గోల్డెన్ ఓక్ హైస్కూల్ విద్యార్థులు

'మత్తు' అనర్థాలను ప్రజలకు వివరించాలి

● వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

వరంగల్ క్రైం: మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలను ప్రజలు, విద్యార్థులకు వివరించి కమిషనరేట్‌ను మత్తు పదార్థల రహితంగా మార్చాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ పిలుపునిచ్చారు. శనివారం యోగా డే సందర్భంగా తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ వింగ్ ఆధ్వర్యాన మత్తు పదార్థల వ్యతిరేక వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజలు, పోలీసులు కలిసికట్టుగా పనిచేసి మత్తు పదార్థాలను తరిమి కొట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థుల చేతల మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో బూతుల వద్ద అధికారులు, విద్యార్థులు ఫొటోలు దిగారు. కార్యక్రమంలో తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ విభాగం డీఎస్పీ సైదులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



మొక్క నాటుతున్న డీఎం ప్రఖార్ వర్మ

కాజీపేట: పర్యావరణ పరిరక్షణకు అందరి బాధ్యత అని, అందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వరంగల్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ మేనేజర్ ప్రఖార్ వర్మ సూచించారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాజీపేట ఎఫ్‌సీఐ ఆవరణలో శనివారం పలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎఫ్‌సీఐ మేనేజర్లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ కుమార్, ధీరజ్‌కుమార్, శ్రీధర్, జగదీష్, సిద్దోజు తదితరులు పాల్గొన్నారు.

యోగా.. భారతీయ వారసత్వ సంపద

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

హన్మకొండ కల్చరల్: యోగా.. భారతీయ వారసత్వ సంపద అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హనుమకొండ వేయిస్తంభాల ఆలయ ప్రాంగణంలో కేంద్ర పురావస్తు శాఖ, ఆయుష్ విభాగం, తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో డాక్టర్ రాము నేతృత్వంలో యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. యోగా నిపుణులతో పాటు 500 మంది ఎన్‌ఎస్‌ఎస్ కేడెట్లు, సాధకులతో కలిసి ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ప్రత్యేకంగా యోగా ఆసనాలను వేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ యోగా శిక్షణకు మరిన్ని కేంద్రాలు అందుబాటులోకి రావాలన్నారు. గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ.. నగరంలోని యోగా సెంటర్లపై అవగాహన కల్పించాలని, నూతన యోగా కేంద్రాల్ని ఏర్పాటు చేసి ప్రజల్ని ప్రోత్సహించాలని కోరారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లను అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, వీరచక్ర అవార్డు సచిన్ నింబాల్కర్, కల్నల్ పీపీ కిషోర్, లెఫ్టినెంట్ కల్నల్ టి.విజయ్‌కుమార్, జిల్లా వైద్యాధికారి అప్పయ్య, కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకన్న, ఆర్కియాలజికల్ ఇంజనీర్ కృష్ణ చైతన్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి కల సాకారం

కాజీపేట అర్బన్: మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ కలలుగన్న ప్రతీ కుటుంబానికి సొంతిల్లు కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తోందని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రేటర్ వరంగల్ 44, 45వ డివిజన్ల పరిధిలోని కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శనివారం మంజూరు పత్రాలు అందజేసి, ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నర్మెట వెంకటరమణ గౌడ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కడిపికొండలో నిరుపేదలకు రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖకృష్ణ, సట్ల సదానందం, రాజారపు స్వామి, నర్మెట వేణుగోపాల్, కట్కూరి రమేష్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

హసన్‌పర్తి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. ఆయా గ్రామాలకు చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు.. లబ్ధిదారుల వద్దకు వెళ్లి ప్రొసీడింగ్స్ అందజేసి ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేస్తున్నారు. ఈ క్రమంలో హసన్‌పర్తి, భీమారం, వంగపహాడ్, పెగడపల్లి, ఎల్లాపురం, ముచ్చర్లల్లో పనులు చురుకుగా సాగుతున్నాయి. హసన్‌పర్తిలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, జన్ను రవి, బల్సుకూరి శ్రీనివాస్, పుల్లా రవి, వీసం సురేందర్ రెడ్డి, కనపర్తి కిరణ్, భీమారంలో జరిగిన కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గడ్డం శివరాం, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరుణ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మార్క్ రాజు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న హైమావతి, తదితరులు



వరంగల్ చౌరస్తా: వరంగల్ లేబర్ కాలనీలో..

కాజీపేట అర్బన్: మహిళా చట్టాలపై అతివలు అవగాహన కలిగి ఉండాలని సఖి వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ హైమావతి అన్నారు. కాజీపేట మండలం కుమ్మరిగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో శనివారం ఏర్పాటు చేసిన సఖి సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ బాధిత మహిళలు, బాలికలకు ఉచిత వైద్యం, పోలీస్, న్యాయ సహాయం, కౌన్సెలింగ్ తాత్కాలిక వసతి వసతి కల్పిస్తున్నట్లు వివరించారు. బాధిత మహిళలు 181, 0870 2452112, 73829 83088 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సఖి సెంటర్ సేవలను వినియోగించుకోవాలి

వరంగల్ చౌరస్తా: మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధులు సఖి సేవలను వినియోగించుకోవాలని లీగల్ కౌన్సిలర్ శోభారాణి తెలిపారు. వరంగల్ లేబర్ కాలనీలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సఖి సెంటర్ సేవలు, మహిళల హక్కులు చట్టాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వర్కర్ స్వప్న, సులోచన పాల్గొన్నారు.

ఆధునిక ప్రపంచానికి యోగా ఓ వరం



యోగా చేస్తున్న కలెక్టర్ సత్యశారద, తదితరులు

● వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద

ఖిలా వరంగల్: ఆధునిక ప్రపంచానికి అందించిన మహాద్భుతమే యోగా అని, చారిత్రాత్మక ప్రదేశంలో యోగా చేయడం సంస్కృతి గొప్పతనాన్ని గుర్తు చేస్తుందని కలెక్టర్ సత్యశారద అన్నారు. ఖిలా వరంగల్ మధ్యకోటలోని నాలుగు కీర్తితోరణాల మధ్య శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆయుష్, పురావస్తుశాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ సత్యశారద, పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్ జ్యోతి ప్రజ్వాలన చేసి యోగా ప్రారంభించారు. ఈసందర్భంగా 1,000 మంది సాధకులు, అధికారులతో కలిసి యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమ, పోశాల పద్మ, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ అనుసూయ, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఆయుష్ జిల్లా ఇన్‌చార్జ్ మైదం రాజు, డీపీఆర్‌ఓ అయూబ్ అలీ, డీఎంహెచ్‌ఓ సాంబశివరావు, సీపీఓ గోవిందరాజన్, డీబీసీడీ ఓ పుష్పలత, తహసీల్దార్లు బండి నాగేశ్వర్ రావు, ఫణికుమార్, యోగా గురువు అమృతవల్లి, నోడల్ ఆఫీసర్ రాజేందర్, పురావస్తుశాఖ అధికారి కృష్ణారెడ్డి, కేంద్ర పురావస్తుశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మానవ జీవన గమనాన్ని మార్చే సాధనం విద్య

వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రవీందర్‌రావు

హసన్‌పర్తి: సమాజంలో మానవ జీవన గమనాన్ని మార్చే ఏకైక సాధనం విద్య అని వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రవీందర్‌రావు అన్నారు. 65వ డివిజన్ ఎల్లాపురంలోని ఎస్‌పీఆర్ పాఠశాల ఎక్సలెన్స్‌లో ప్రతిభా పురస్కారోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఐఐటీ, జేఈఈల్లో ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థులను సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రవీందర్‌రావు మాట్లాడుతూ తల్లిఒడి.. మొదటి బడి అని అన్నారు. కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఎస్‌పీఆర్ ఎక్సలెన్స్ పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషగిరిరావు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యవర్గ సంఘాల నాయకులు రాంబాబు, జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నగరవ్యాప్తంగా శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. - సాక్షి నెట్‌వర్క్



నివాళులర్పిస్తున్న కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ రాజేందర్, తదితరులు



ఏకశిల పార్కులోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే నాయిని



విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం బాధ్యులు



నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



కేయూ జంక్షన్‌లో..



జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, నాయకులు

ఆలయ వ్యవహారాలు ధర్మబద్ధంగా నిర్వహించాలి

● పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఈఓ శేషభారతి

హన్మకొండ కల్చరల్ : ఆలయ వ్యవహారాలు ధర్మబద్ధంగా నిర్వహించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సూచించారు. వరంగల్ శ్రీభద్రకాళి దేవాలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఈఓ శేషభారతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ బండారు శివసుబ్రహ్మణ్యం మండలి చైర్మన్‌గా, తొనుపునూరి వీరన్న, శ్రవణ్‌కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుక్కూరి మయూరి, గండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల అంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్‌రావు సభ్యులుగా, దేవాలయ ముఖ్య అర్చకుడు నరసింహమూర్తి ఎక్స్–అఫీషియో సభ్యుడిగా ప్రమాణం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు భద్రకాళి శేషు, పరిశీలకులు అద్దంకి విజయ్‌కుమార్, మట్వాడ సీఐ గోపి, సిబ్బంది, కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి పాల్గొన్నారు.

'ఆచారాలను మార్చాలని చూస్తే ఊరుకోం'

హన్మకొండ కల్చరల్: భద్రకాళి దేవాలయంలో లేని ఆచారం తీసుకువచ్చి అమ్మవారి ఆలయ విశిష్టత, ప్రజల విశ్వాసం, ఆచార వ్యవహారాలపై తప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం బంగారు బోనం కార్యక్రమం చేపట్టి అమ్మవారి ఆచారాలను మార్చాలని చూస్తే ఊరుకునేది లేదని బీజేపీ హనుమకొండ మాజీ అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి హెచ్చరించారు. భద్రకాళి దేవాలయాన్ని శనివారం సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ అమ్మవారిని దర్శించుకున్న సమయంలో ఆలయ, ఆచార వ్యవహారాలను అనుసరించి పూజలు చేశారని గుర్తుచేశారు. బంగారు బోనం కార్యక్రమం వాయిదా చేయడం కాదు పూర్తిగా రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, సంద్ర మధు, అనిల్, మురళి, రమేష్, రుత్విక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే విజయం తథ్యం

కాజీపేట రూరల్: కష్టపడితే సాధించలేనిది ఏమీ ఉండదని, అందుకు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రేరణ అని టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘం, కేటాచిస్ట్ సిస్టర్స్ ఆఫ్ సెయింట్ ఆన్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కాజీపేట బాలవికాస ప్రాంగణంలోని దివ్య దీప్తి భవనంలో ఎల్‌కేజీ నుంచి పీజీ చదువుతున్న 55 మంది అనాథ విద్యార్థులకు సంవత్సరానికి సరిపడా మెటీరియల్స్‌ను శనివారం ఉచితంగా అందించారు. మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్, సీఎస్ఈ డైరెక్టర్ సిస్టర్ జ్యోతి, ఎన్పీడీసీఎల్ ఇన్‌చార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్ లాల్, టి.మధుసూదన్, వి.తిరుపతి రెడ్డి, సీఈలు కె.తిరుమల్ రావు, రాజు చౌహన్, రవీంద్రనాథ్, రాష్ట్ర గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘం కంపెనీ సెక్రటరీ శ్రీరాం నాయక్, అధ్యక్షుడు హర్జీనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.